# ప్రకృతిధర్మం

సి.వి. సత్యవతి శర్మ
సి.యస్. సోమయాజులు

'నాన్నగారు' ఇంక నేను స్కూలుకు వెళ్లను' పదవతరగతి చదువుతున్న నీరజ తండ్రి విష్ణు వర్ధనరావుతో కళ్ల వెంబడి నీళ్లు పెట్టుకుంటూ చెప్పింది

'ఏమ్మా' ఏం జరిగింది ఏడుస్తున్నావేంటి?' కూతురు కేసి చూసి కుర్చీలో కూర్చుని ఏదో రాసుకుంటున్న వర్ధనరావు అడిగాడు

రోజూ స్కూలుకు వెడుతూంటే ఎవడో తెలీదు మామ కూతురు వెళ్లి పోతోంది అని వెనకబడు తున్నాడు నీరజ అంది

మీ హెచ్ ఎమ్ గారితో చెప్పక పోయావా? వర్ధనరావు సముదాయించే దోరణిలో అన్నాడు

మా స్కూల్లో కుర్రాడు కాదు ఎవడో రోడ్డు మీద ఏదో అంటే నేనేం చేస్తాను అంటారు అందుకని చెప్పలేదు ఎడుస్తూ చెప్పుతోంది

అట్లాగా' వర్ధనరావు ఆలోచిస్తున్నాడు

నిన్నే అంటున్నాడా? అందర్నీ అంటున్నాడా?' తండ్రి అడిగాడు

మిగతా వాళ్ల గొడవ నాకేం తెలుస్తుంది మొన్న నా పేరు పెట్టి పిలిచాడు వాడికి నా పేరు ఎలా తెల్సిందో నీరజ చెపుతోంది

'మరినాకెప్పుడూ చెప్పలేదేమమ్మ అనునయంగా అడిగాడు

ఒకటి రెండురోజుల్లో వాడి గొడవ పోతుంది అనుకున్నాను కాని రోజు రోజుకు వాడి రౌడీతనం ఎక్కువవుతోంది నీరజ ఏడుస్తూనే చెబుతోంది

టిఫిన్ బాక్సు సర్ది తల్లి వీధి గదిలోకి వచ్చింది ఏడుస్తున్న నీరజను చూసి తల్లి రామలక్ష్మి ఏమిటి?' అని చూసింది వర్ధనరావు చెప్పాడు

'నేను చెప్పాను కదమ్మ రోడ్డు మీద వెడుతూంటే అనేక మంది అనేకం కూసుకుంటారు తలొంచుకుని నిన్ను కాదన్నట్లు వెళ్లి పొమ్మన్నాను గదా' రామలక్ష్మి చెప్పింది.

'మంచి సలహా ఇచ్చావు చిన్న పిల్ల మానసికంగా నలిగి పోతూంటే చూస్తూ ఊరుకుంటామా?' వర్ధనరావు అన్నాడు

'ఊరుకోక ఏం చేస్తాం? అనేక సమస్యలు ఎదురవుతాయి మవునంగా ఉంటే వాటంతట అవి పరిష్కారం అయ్యిపోతాయి' రామలక్ష్మి అంది

నేను స్కూలు మానేస్తాను' నీరజ అంది

స్కూలుకు నేను తీసుకు వెళ్ళి దింపి తిరిగి తీసుకు వస్తాను నీ మీద ఈగ వాలనివ్వను' వర్ధనరావు పట్టుదలతో అన్నాడు

'ఏమీ అక్కర్లేదు నలుగురితో వెళ్లి వచ్చేస్తుంది ఒంటరిగా వెళ్లకు తల్లి నచ్చ చెప్ప బోయింది

'నీకేం తెల్సు వంట ఇల్లు అనుకున్నావా? నడి రోడ్డు మీద వ్యవహారాలు వీటి సంగతి నేను తేలుస్తాను' వర్ధనరావు కోపంతో అన్నాడు

నీరజను స్కూల్లో తన స్కూటర్ మీద తీసుకు వెళ్లి దింపాడు తిరిగి వస్తూంటే ఒరేయ్! మామా ఎక్కడ నుండో గట్టిగా పిలుపు విన్పించింది

స్కూటర్ ఆపాడు చుట్టూ కలయ చూశాడు ఎవరూ అరకంగా అరచే వాళ్ళున్నట్లు కనపడలేదు పిరికి పంద కోపంతో పైకి అన్నాడు

స్కూలు వదిలే సమయానికి వచ్చాడు కూతుర్ని స్కూటర్ మీద తీసుకు వెళ్ళి పోయాడు రెండు రోజులు గడిచాయి

'అమ్మా' ఈవేళ నాకు చాలా ముఖ్యమైన పని ఉంది నువ్వు వెళ్లమ్మ నీజోలికి రాడు వస్తే వాడి సంగతి నేను చూస్తాను అన్నాడు వర్ధనరావు

నీరజ సాయంత్రం ఇంటికి వస్తూనే బోరున ఏడ్చింది

మామామ నన్ను చూసుకోమని వదిలేశాడు అంటూ వెదవ కూతలు కూస్తూ వెంబడించాడు నీరజ చెప్పింది

'పోలీసురిపోర్టు ఇస్తాను చాలా కోపంతో వర్ధనరావు బార్య రామలక్ష్మితో అన్నాడు

వాడు ఎవరో మీకు తెలుసా?' రామలక్ష్మి అడిగింది

'తెలీదు వాళ్లే పట్టుకుంటారు వెధవకు తిక్క కుదురుతుంది' వర్ధనరావు అన్నాడు

'వాడెవడో చెబితే వాళ్లేమయినా చేస్తారు అయినా పోలీసులకు రిపోర్టు లిచ్చి అల్లరి చేసుకోవడం మంచిదికాదు' రామలక్ష్మి చెప్పింది

'ఇలాంటి వెధవల్ని ఏరెయ్యాలి తలొంచుకుని స్కూలుకు వెళ్లే ఆడపిల్లని అల్లరి చేస్తాడా?' ఆవేశంతో వర్ధనరావు అంటున్నాడు

'ఎవరైనా పెద్ద వాళ్లతో చెప్పండి వాళ్ల పెద్ద వాళ్లకి కబురు పెట్టి వాడి అల్లరి తగ్గిస్తారు' రామలక్ష్మి చెపింది

వర్ధనరావు ఆలోచించాడు తను మధ్య తరగతి మనిషి ఉన్న కొద్ది ఆస్తితో స్కూల్లో టీచర్ ఉద్యోగం చేస్తూ కాలక్షేపం చేస్తున్నాడు అన్నింటికి సౌఖ్యంగా ఉంటుందని పట్నంలో మకాం పెట్టాడు దగ్గర్లో ఉన్న పల్లెటూళ్లో ఉన్న తను పని చేసే స్కూలుకు రోజూ స్కూటర్ మీద వెళ్ళి వస్తూ ఉంటాడు

ఒక నెల సెలవు పెట్టాడు ఆ సెలవు ఈ సమస్యకు ఖర్చయి పోయేటట్లు ఉంది

నమస్కారం! నేను విష్ణువర్ధనరావుని స్కూలు టీచర్ని మీతో చిన్నపని ఉండి వచ్చాను'' చెప్పాడు

వాలు కుర్చీలో చుట్ట కాల్చుకుంటూ పడుకుని వున్న గోళీలరావు తల ఎత్తి చూశాడు కర్ర కుర్చీ ఉంది దాని మీద కూర్చోమని సైగ చేశాడు విష్ణువర్ధనరావు కూర్చున్నాడు

ఏమిటి విశేషం? అన్నట్లు చూశాడు గోళీలరావు

మీతో ఒక విషయం మాట్లాడాలని వచ్చాను వర్ధనరావు సమాదానం చిరాకుగా ముఖం చిట్లించాడు ఏమిటి? గోళీలరావు అన్నాడు

ఈ చుట్టు పక్కల మీకు మంచి పరపతి ఉంది పైగా మీరంటే ఈ ఊళ్లో చాలా మందికి ఒక రకమైన గౌరవం' వర్ధనరావు చెప్తున్నాడు

గోళీలరావు వాలుకుర్చీలో సర్దుకుని కూర్చున్నాడు బుజాలు పైకి ఎగర వేశాడు చుట్ట పొగ గబగబా రెండు మూడు దమ్ములు లాగాడు

గోళీలరావు అసలు పేరు ఎవరకూ తెలీదు చిన్నప్పుడు గోళీలాటలో చాలా గొప్ప వాడిగా పేరు తెచ్చుకున్నాడు రౌడీలకు హడల్ మామూలు మనుషుల మాట వేరే చెప్పక్కర్లేదు ఇతరులకు ఉపకారం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి అయితే ఉపకారం వెనుక సామాన్యుని ఆలోచనకు అందని స్వార్థాలు ఉన్నాయని మేధావుల అంచనాలు

'ఏమిటి అసలు విషయం?' గోళీలరావు వర్ధనరావు వైపు చూశాడు

వర్ధనరావు విషయం చెప్పాడు 'తలొంచుకుని స్కూలుకు వెళ్లే పిల్లల్ని ఇలా అల్లరి చేయడం మర్యాదా? కొంచెం మీరు మందలించాలి' వర్ధనరావు అన్నాడు

గోళీలరావు పెద్దగా నవ్వాడు తెరలు తెరలుగా నవ్వుతున్నాడు వర్ధనరావు ఆశ్చర్యంగా చూస్తున్నాడు

'పంతులుగారు! ఇదొక పెద్ద విషయమంటండీ పెకృతి ధర్మం కుర్రాగోడు వయస్సు వచ్చేసరికి యిషువంటి లింకుల్లో దిగుతాడు'

వర్ధనరావుకి అరికాలి మంట నెత్తికెక్కింది నీలాంటి మూర్ఖులుండబట్టే సమాజంలో స్త్రీకి రక్షణ లేకుండా పోయింది వర్ధనరావుకు ఆవేశం అధికమవుతోంది అయినా చాలా అదుపులో ఉంచుకున్నాడు

ఇంతలో చిలకల రావు వచ్చాడు చిలకలరావు



ఎలిమెంటరీ స్కూల్లో మాష్టరు పిల్లలకు చదువు ఏం చెబుతాడో తెలీదు కాని గోళీలరావుకి కుడిభుజమని పెద్ద పేరు కాలేజీలో ఇంటర్ దాకా చదివి తరువాత చదువు అబ్బకపోతే వాళ్ళనీ వీళ్ళనీ పట్టుకుని టీచర్ ట్రయినింగ్ సీటు సంపాదించి చివరకు మాష్టరు అయిపోయాడు

'కూకో' గోళీలరావు అన్నాడు చిన్న పీట ఇంట్లోంచి తెచ్చుకుని గోళీలరావు కుర్చీ పక్కన వేసుకుని కూర్చున్నాడు

పంతులుగోరి పిల్లని ఇస్కూలు కెడుతూంటే కుర్రాగోడు యేదిపిత్తున్నాడంట' గోళీలరావు అన్నాడు

ఓస్! ఇంతేనా! ఇంకా పెద్ద రాజకీయం ఏదో అనుకున్నాను చిలకలరావు నిట్టూర్చాడు

మాష్టారు! నాకు ఒక సంగతి గుర్తుకొస్తోంది చెప్పమంటారా? చిలకలరావు అన్నాడు

నిశ్చేష్ముడయి ఉన్న వర్ధనరావు అచేతనంగా వింటున్నాడు

నేను కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లో ఒకసారి ఏం జరిగిందో తెలుసా?' చిలకలరావు అన్నాడు

చెప్పో! చెప్పకుండా ఎట్లా తెల్సుద్ది? గోళీలరావు అన్నాడు

ప్రిన్సిపాల్ చెట్టుకింద నుంచున్నాడు క్లాసు ల్లోకి అందరూ వెడుతున్నారు అప్పుడే మూడో బెల్లయింది ఒకమ్మాయి ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళింది

ఏం జేసిందేంటి? గోళీలరావు ఉత్సుకతతో గాడు

ఫలానా అబ్బాయి నా పమిట లాగాడు నన్ను ఏదిపిస్తున్నాడు అని చెప్పింది ప్రిన్సిపాల్ ఆమెను ఎగాదిగా చూశాడు

బొడ్డు క్రిందకు ఇంకా క్రిందకు చీరకట్టుకో ఆదేకాడు నేను లాగుతాను నీకొంగు' అన్నాడు ప్రిన్సిపాల్

భరించలేని విదంగా చిలకలరావు, గోళీలరావు నవ్వడం మొదలు పెట్టారు చిలకలరావు చెప్పిన మాట ఒక ప్రిన్సిపాల్ అంటాడా? అని ఎవరు ఆలోచిస్తారు ఆ చోటు వారిది అలాంటి చోట ఉండడం మంచిది కాదనిపించింది వర్ధనరావుకు

* * * * *

బస్సుస్టాండు కాలేజీ విద్యార్థినులతో కళకళలాడుతోంది ఎంతో మంది బాడీగార్ళ్ళు వూరుగూరు నుండి వచ్చి చదువుకునే విద్యార్థినులు కాలేజీ వదలగానే బస్సుస్టాండుకు వస్తారు

అందంగా కన్పించే ఆవయస్సులో ఉండే అమ్మాయిలు సామూహికంగా కలసి వెళ్ళి

పోతూంటారు చూడముచ్చటగా ఉండే ఆసమూహాల కదలిక మన దేశ ప్రగతికి ప్రతీకలుగా కన్పిస్తాయి

'హలో్ డార్లింగ్, కమాన్ బొత్తాలు పూర్తిగా పెట్టుకోని చొక్కాతో టైట్ ఫ్యాంటులో వున్న యిరవై ఏళ్ళ కుర్రాడు బెదిరిపోతూ చెయ్యి వెనక్కు లాక్కొంటున్న ఆమెను బలవంతంగా లాగేస్తున్నాడు

సర్కస్ చూసినట్లు అందరూ చూస్తున్నారు అందరకూ విషయం అవగాహన అవుతోంది అయితే ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకునే అవలక్షణం ఉండకూడదని నమ్మే నాగరికులు వాళ్ళంతా

చేతిలో చిన్న బ్యాగ్‌తో వున్న పాతికేళ్ళ యువకుడు స్పీడుగా వచ్చాడు 'ఆ అమ్మాయిని అలా లాగుతున్నా వేమిటి?' గద్దించి అడిగాడు

'నోర్మూయ్' ఎదవ వేషాలు ఎయ్యకు ఇదేమన్నా నీకూతురా? జాగ్రత్త' యిరవై ఏళ్ళ కుర్రాడు పాతికేళ్ళ యువకుడిని తీసిపారేసి మాట్లాడు తున్నాడు

ఏంరా మాట్లాడుతున్నావు నన్నే ఇంత రెక్లెస్‌గా మాట్లాడు తున్నావ్ నువ్వు ఎవ్వడివైనా నీతొక్క ఎక్కలాగేస్తాను కాలర్ పట్టుకున్నాడు

పిల్లిలా ఇరుక్కుపోయాడు ఆకుర్రాడు పళ్ళు అమ్ముకునే కుర్రాళ్ళు, లైసెన్సు కూలీలు పుస్తకాల స్టాల్ యజమానులు అందరూ అన్నారు పాపం పండింది అన్ని రోజులూ మనవేనా? వీడి ఆగడాలు చూడ లేక పోతున్నాం'

పాతికేళ్ళ యువకుడు ఆ ఊరికి కొత్తగా వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు అని చాలా మందికి తెలీదు ప్రయాణం వాయిదా వేసుకుని ఆ కుర్రాడిని ఈడ్చుకుంటూ పోలీసుస్టేషన్‌కు తీసుకు పోయాడు

వర్ధనరావు కూతురు నీరజకు లెక్కలు' చెబుతున్నాడు గుమ్మంలో ఎవరో నుంచుని ఉంటే తలెత్తి చూశాడు చిలకలరావు 'రండి లోపలకు' అని వర్ధనరావు ఆహ్వానించాడు నీరజ

# ప్రకృతి ధర్మం

పుస్తకాలుచ్చుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది

'మీ సహాయం కోసం వచ్చాను' గోశీలరావు పంపాడు' చిలకలరావు చెప్పాడు

వర్ధనరావుకి ఏమీ అర్థంకాలేదు

'మీ అమ్మాయికి సమస్య లేదు కదా? గోశీలరావు అడగమన్నారు ఆ రౌడీ వెధవకు గట్టిగా చెప్పారు' చిలకలరావు అంటున్నాడు

నిజంగా రెండు మూడు రోజుల నుండి ఆరౌడీ వెధవ కన్పించటం లేదు నీరజను ఏమీ అనటంలేదు గోశీలరావు తప్పకుండా కలుగ జేసుకుని ఉంటాడని నమ్మాడు వర్ధనరావు

'గోశీలరావు గార్కి నాకృతజ్ఞతలు చెప్పండి' వర్ధనరావు అన్నాడు

'మీ కృతజ్ఞతలు చెప్పకోవడం కాదు మీ కృతజ్ఞతలు చేతల ద్వారా చూపించుకునే అవకాశం వచ్చింది మీకు' చిలకలరావు అన్నాడు

'నాకు సహాయం చేసిన వారికి నా చేతులో ఉన్న పని ఇతరులకు ఇబ్బంది రానంత వరకూ ఏదైనా చేస్తాను' అన్నాడు వర్ధనరావు

ఏమిలేదు! మూడు రోజుల క్రితం బస్సు స్టాండులో ఒక చిన్న గొడవ జరిగిందట అన్యాయంగా ఒక కుర్రాడు ఈ గొడవలో ఇరుక్కున్నాడు కొత్తగా మాణిక్యాలరావు అనే యస్ ఐ వచ్చాడు దేముడు దిగివచ్చినా ఆ కుర్రాడిని వదలనంటున్నాడు అన్యాయంగా వాడిని చితక బాదేస్తున్నారుట '

'నేనేం చెయ్యగలను?' వర్ధనరావు అడిగాడు

'ఉపాధ్యాయుడిగా మీ గొప్పదనం మా అందరకూ తెలుసు మాణిక్యాలరావు మీదగ్గర చదువుకున్నాడట మీరంటే చాలా గౌరవం అని తెల్సింది' చిలకలరావు చెప్తున్నాడు

మాణిక్యాలరావు బాగాగుర్తు తెచ్చుకుంటు న్నాడు అవును జ్ఞాపకం వచ్చింది పదేళ్ళ క్రితం జరిగిన సంఘటన మాణిక్యాలరావు తెలివైన విద్యార్థి ఇంట్లో తినడానికి లేనిస్థితి అనుకోని పరిస్థితులలో చదువు మానెయ్య వలసి వచ్చిందతనికి తనింట్లో పెట్టుకుని చదువు చెప్పించాడు మాణిక్యాలరావు లాంటి వాళ్ళు ఎందరో తగిన చేయూత లేక తమ భవిష్యత్‌ను కోల్పోసుకుంటున్నారు ఏవో పాత జ్ఞాపకాలు వర్ధనరావుకు ఏంతో ఆనందంగా ఉంది

'బహుశా' మాణిక్యాలరావు గారు మీయింటికి వస్తారు ఆయనతో ఆకుర్రాడి సంగతి చెప్పి ఏడిచి పెట్టమనండి' చిలకలరావు వర్ధనరావు కేసి చూసి అన్నాడు

వర్ధనరావు తలూపాడు గోశీలరావుగారితో వ్యవహారం తనతో సిఫార్సు ఆనాటి వాళ్ళ నవ్వులు వర్ధనరావుకు జోరుగా వినిపిస్తూ ఉన్నాయి చిలకలరావు వెళ్ళిపోయాడు సాయంత్రం మాణిక్యాలరావుని చూడడానికి వెళ్ళాలనుకున్నాడు

'నమస్కారం! మాష్టారూ!' గుమ్మంలో నుంచుని వినయంగా పలకరిస్తున్న మనిషిని చూశాడు మాణిక్యాలరావు బాగా ఎదిగాడు పోల్చుకో లేనంతగా మారాడు

దా! మాణిక్యం! సాయింత్రం అయిదింటికి నేనే నిన్ను చూడడానికి వద్దామనుకుంటున్నాను' వర్ధనరావు అన్నాడు

'అదేమిటండి మాస్టారూ! నేను ఏ ఉద్యోగం చేస్తున్నా ఎప్పటికీ మీ శిష్యుడినే నేను మీదగ్గరకు వచ్చి ఆశీర్వచనం పొంది వెళ్ళడం నాకు సంతోషం' మాణిక్యాలరావు అన్నాడు

'నీలాంటి శిష్యుడు దొరకడం నా అదృష్టం' వర్ధనరావు అన్నాడు

'కాదు మాష్టారు! మీలాంటి మాష్టారు దొరకడం నా అదృష్టం నాలాటి శిష్యులు మీకు చాలామంది ఉంటారు కాని నాకు మీలాంటి మాష్టారు ఒక్కరే మరింకెవ్వరూ లేరు' మాణిక్యాలరావు అభిమానంగా చెబుతూ ఉంటే వర్ధనరావుకు చాలా సంతృప్తిగా ఉంది

లోపలకు వచ్చిన మాణిక్యాలరావు కూర్చున్నాడు చిన్ననాటి కబుర్లు చెబుతున్నాడు కాఫీ తెచ్చింది రామలక్ష్మి 'నమస్కారమండి' మాణిక్యాలరావు ఆమెకు నమస్కరించాడు 'మీ పాప ఏది?' నీరజ వచ్చింది 'మేము చదువుకునేటప్పుడు మీరు చాలా చిన్న పిల్ల ఇప్పుడేం చదువుకుంటున్నారు'


టిన్త్ క్లాసు నీరజ చెప్పింది.

'ఎక్కడ చదువు తున్నారు'

'ఈఊళ్ళోనే' నీరజ చెప్పింది, మాణిక్యాలరావు అదోలా అయిపోయాడు 'మాష్టారూ! మీ అమ్మాయిని మీ స్కూల్లో చేర్పించ లేదా?'


'రోజూ నేను ఎలాగో వెళ్ళక తప్పదు అమ్మాయిని ఈ ఊళ్ళోనే జేర్పించాను' వర్ధనరావు అన్నాడు

'మూడు రోజుల క్రితం ఆడపిల్లలను వేధిస్తున్న నేరం క్రింద ఒక రౌడీ వెధవని అరెస్టు చేశాను. వాడు నా ఎదురుగానే ఆడపిల్ల చెయ్యి పుచ్చుకు లాగుతున్నాడు నన్ను తిట్టాడు మఫ్టీలో ఉన్నాను అప్పుడు నాకు చాలా కోపం వచ్చింది. వాడి



# ధర్మపథం

## సీతాదేవి విశిష్టత



మన పురాణ పతివ్రతలలోనూ, ఉత్తమ గుణవంతులలోనూ సీతాదేవిని మించిన వారు కానరారు.

కైక శ్రీరామునకే వనవాసాన్ని విధించింది కాని, సీతకు విధించలేదు. అయినా, భర్తతో ఉండే లోకమని తలచిన సీత తానే కోరి అతన్ని అనుగమించింది. చిత్రకూటంపై ఉన్నప్పుడు కాకాసురుడు, రక్తం ప్రవహించేటట్లు తన్ను హింసించగా, భర్తకు నిద్రాభంగం కలుగుతుందని, బాధను సహించినదే కాని శ్రీరాముని లేపలేదు. స్త్రీ జనసామాన్యమైన భీరుత్వం ఆమెకు ఎంతో దూరంగానే ఉండినది.

మాయలేడిని పట్టుకొనుటకు భర్త దూరంగా పోయినపుడు, ఆర్తనాదం శ్రీరామునిదే అని భ్రాంతిపడి, భ్రాతృ రక్షణకై లక్ష్మణుణ్ణి వెళ్ళాలని తాను కోరినా, రామాజ్ఞను దాట సమ్మతింపని లక్ష్మణుడు తన మాట విననప్పుడు - ఆమె అతన్ని అనరాని మాట లనడం సముచితం కాదనే మనకు తోచవచ్చు. కాని, ఆ రీతిగా నిందిస్తేనే గాని అతడు కదలడనే సంకల్పంతోనే అలా నిందించడం జరిగిందే కాని లక్ష్మణునిపై ఆమెకు వాత్సల్యం, విశ్వాసం లేకకాదు.

తాను అశోకవనంలో ఉన్నప్పుడు రావణుడు తనను ఒప్పించుటకు రాగా, పరపురుషునితో ముఖాముఖి మాటలాడడం కూడదని తృణాన్ని అడ్డు పెట్టుకొని మాట్లాడి అతనికి బుద్ధి చెప్పడం ఆమె ఉచితజ్ఞతకు గొప్ప నిదర్శనం.

రావణ వధానంతరం తన ఉత్తమ శీలాన్ని ప్రదర్శించడానికి, పతి యానతి ననుసరించి అగ్నిప్రవేశం చెయ్యడం ఆమె వంటి దానికే తగి ఉన్నది.

జనాప వాదానికి భయపడిన రాముడు తన్ను అడవికి పంపి దిక్కులేని దానినిగా చేసినప్పుడయినా ఆమె ఆయనను పల్లెత్తు మాట ఆడలేదు. తన కష్టాలకు తన దురదృష్టమే కారణమనుకొన్నది. ఆ ధైర్యవతికి ఆత్మహత్య చాలా సులభమైనదే! అందువల్ల తన భర్తకు అపఖ్యాతి కలుగుతుందని, దానికి సిద్ధపడలేదు. అంతేకాని ప్రాణాలపై తీపి చేత కాదు. అశ్వమేధాశ్వం పట్టుకున్న కుశలవులు శ్రీరాముని సైన్యంతో యుద్ధం చెయ్యడం ఆమెకు తెలియదు. మొదట తెలిస్తే యుద్ధం జరిగేది కాదు.

పరమ పవిత్ర అని అందరి యెదుట రుజువైన తన్ను తిరిగి పరీక్షించదలచినపుడు ఆత్మాభిమానం గల ఆ మానవతి భూమిలో కుంగిపోవలసి వచ్చినది. ఆమె జీవితం దుఃఖంతోనే ముగిసింది.

–బులుసు వేంకటరమణయ్య

వ్యవహారం కూపీలాగాను

మాష్టారి అమ్మాయి నెవరినో స్కూలుకు వెడుతూంటే ఏడిపిస్తున్నట్లు తెల్సింది మాష్టారు అంటే నాకు ఎంత గౌరవమో మీకు తెలుసుకదా''

వర్ధనరావు వింటున్నాడు

'చాలామంది ఆడపిల్లల్ని వేధిస్తున్నాడుట అందరి గురించి తెలుసుకున్నాను తండ్రి మరొక రౌడీట పిల్లాడిని అచ్చుపోసిన ఆంబోతులా వదిలేశాడు స్టేషన్‌లో పడెయ్యగానే లబోదిబో మంటూ వచ్చాడు. చాలా మంది పెద్ద వాళ్ల చేత చెప్పించాడు. నా ఉద్యోగానికి నీళ్లు ఒదులు కొనేలా చేస్తానని బెదిరిస్తున్నాడు

మాష్టారు. చిన్నప్పుడు పాఠాలు చెప్పి పైకి తీసుకు వచ్చారు వన్ను. నా కొక సందేహం ఉంది. చెప్పండి సార్' మాణిక్యాలరావు అడిగాడు

'ఉద్యోగం పోతుందనే భయంతో ఇటువంటి వెధవల్ని చూసి చూడనట్లు ఊరుకుని నా బ్రతుకు తెరువు నేను చూసుకుంటే ఇతరుల బ్రతుకులకు సమస్యగా వాడిని వదిలి వెయ్యడం సబబు అంటారా?' వర్ధనరావు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తన దగ్గర పాఠాలు నేర్చుకున్న మాణిక్యాలరావు ఎంత గొప్పగా ఎదిగి పోయాడు తనకే పాఠాలు చెప్పే పెద్దవాడయ్యాడు

'ఉద్యోగం బ్రతుకు తెరువు కాదు. ఉద్యోగం చేస్తున్న తృప్తి ఎంతయినా అవసరం. ఉద్యోగాన్ని బట్టి గౌరవం పొందడం కాదు. విధి నిర్వహణ వల్ల ఉద్యోగానికి గౌరవం రావాలి. మీలాంటి మాష్టారు దగ్గర చదువుకున్నందుకు నాకు తెల్సిన ఆదర్శం అది' మాణిక్యాలరావు అంటున్నాడు

'మీ అమ్మాయిని చూసిన తరువాత మరొక విషయం తెలుస్తోంది ఆ రౌడీ వెధవ అల్లరి పెట్టిన అమ్మాయిల్లో మీ అమ్మాయి నీరజ కూడా ఉంది వాడి తండ్రి గోశీలరావుట

మాణిక్యాలరావు ఏదో చెబుతున్నాడు వర్ధనరావుకి వినిపించడం లేదు గోశీలరావు కొడుకు తన కూతుర్ని అల్లరి పెట్టిన రౌడీ వెధవ ఎంత నాటకం ఆడాడు

'దుష్ట శిక్షణ తప్పంటారా?' వర్ధనరావుకి ఈ మాట విన్పించింది

'అది ప్రకృతి ధర్మం' ఏదో ఆలోచిస్తూ అన్నాడు వర్ధనరావు. □